www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 10 అక్టోబర్ 2024



బాల్ బ్యాడ్మింటన్ జాతీయ పోటీలకు శ్రీకాళహస్తి విద్యార్థిని

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రం తరపున పాల్గొనే జట్టులో శ్రీకాళహస్తికి చెందిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినికి చోటు దక్కించుకుంది. విశాఖ జిల్లా వనపర్తి వేదికగా ఈ నెల 5 నుంచి 7వ తేది వరకు నిర్వహించిన అంతర్ జిల్లాల జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో బీ కామ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పసుపులేటి ఉమ విశేష ప్రతిభ కనబరిచింది. ఈ క్రమంలో ఆమె జాతీయ స్థాయిలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఉమను ప్రిన్సిపాల్ రాజశేఖర్, పీడీ నరసింహా రావు, కోచ్ స్వప్న అభినందించారు.

వెంకటసుబ్బమ్మ @ 100 రోజుల పోరాటం

బాధిత కుటుంబానికి సిపిఎం సంఘీభావం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

సంజయ్ గాంధీ కాలనీలో బి. వెంకట సుబ్బమ్మకు చెందిన సర్వే నెంబరు 12లో ఉన్న ఇంటి స్థలాన్ని కాజేయాలనే ఉద్దేశంతో, కొందరు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అందుకు అధికారులు సహకరిస్తున్నారని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని వంద రోజుల నుండి బి. వెంకటసుబ్బమ్మ న్యాయ పోరాటం చేస్తోంది. బుధవారం సిపిఎం నేతలు వెళ్లి ఆమె పోరాటానికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి టి. సుబ్రమణ్యం మాట్లాడుతూ 50 సంవత్సరాల నుండి బి.వెంకటసుబ్బమ్మ సర్వే నెంబర్ 12 లో నివాసముంటున్నారన్నారు. అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్నారని తెలిపారు. గతంలో ఆమె ఇంటి స్థలాన్ని కాజేయాలని అనేకమంది ప్రయత్నించారని, కోర్టు కూడా ఆమెకు అనుకూలంగా జడ్జిమెంట్ ఇచ్చారని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు సర్వేనెంబర్ 12/1 పేరుతో తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు.



బాధిత కుటుంబానికి సిపిఎం సంఘీభావం

రెవిన్యూ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. బి.వెంకట సుబ్బమ్మ కుటుంబానికి న్యాయం జరిగే వరకు సిపిఎం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు ఎస్ జయచంద్ర, జి.బాలసుబ్రమణ్యం, కే వేణుగోపాల్, పి చిన్న, పి.బుజ్జి, ఆర్ లక్ష్మి, పి మునిరాజా, ఎస్ గురమ్మ, బి సాలమ్మ, చల్లా చిన్న వెంకటయ్య, తంజావూరు మురళి, వాసు, రఘు బాబు, బాదుల్లా , బాధితులు జయరాం రెడ్డి, వెంకట సుబ్బమ్మ , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై కోదండరామ

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం పాల్గొన్నారు. సాయంత్రం భక్తులకు గజవాహనంపై దర్శనమిచ్చారు.

స్వర్ణరథంపె ఉభయ దేవేరులు

శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం శ్రీవారు బంగారు తేరులో పయనిస్తూ, భక్తుల్ని తన కపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నత్యాలతోను, భజనబందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరు మాడవీధులలో కడురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు. స్వర్ణ రథోత్సవంలో టీటీడీ ఈఓ జె శ్యామలరావు దంపతులు, అదనపు ఈవో సి సి హెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ శ్రీధర్, సిఇ సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రామస్తుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్న అధికారులు

అంబేద్కర్ విగ్రహ స్థల పంచాయితీ

- గ్రామస్తుల అభిప్రాయాలు సేకరణ
- కలెక్టర్‌కు నివేదించనున్న అధికారులు

ప్రజాశక్తి - సదుం

ఊరికి మంచి చేయాలని అంబేద్కర్ విగ్రహాన్ని ఓ వర్గం రాములవారి గుడి సమీపంలో ఏర్పాటు చేస్తుండగా, మరో వర్గం గ్రామస్తుల అభిప్రాయం తీసుకోకుండా చేశారని, అక్కడినుంచి విగ్రహాన్ని వేరే ప్రాంతానికి మార్చాలన్న వివాదం తారాస్థాయికి చేరింది. ఇరు వర్గాల ఫిర్యాదులతో బుధవారం కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్, ఎస్ఐ సమయంలో 'పంచాయితీ' జరిగింది. ఇరు వర్గాల అభిప్రాయాలను విన్న అధికారులు నివేదికను కలెక్టర్‌కు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అప్పటివరకూ గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఏదిఏమైనా పెత్తందారులకు వ్యతిరేకంగా వివక్షపై దళితులంతా ఏకమవ్వాల్సి ఉండగా, దళితులే రెండు వర్గాలుగా చీలిపోయి స్థల వివాద సమస్యను సృష్టించుకోవడంపై చర్చ నడుస్తోంది.

అమ్మగారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కలకటవారిపల్లి దళితవాడలో గ్రామస్తులు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు పూనుకున్నారు. అయితే ఈ విగ్రహం ఏర్పాటు స్థల వివాదంపై దళితవాడలోనే అభిప్రాయబేధాలు పొడసూపాయి. కలెక్టర్‌కు ఇరు వర్గాల వారు ఒకటికి రెండుసార్లు ఫిర్యాదు చేయడంతో గ్రామస్తులతో కమిటీ వేసి మెజార్టీ అభిప్రాయం మేరకు విగ్రహ స్థల సమస్యను పరిష్కరించాలని గత వారం సదుం తహశీల్దార్‌కు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సదుం తహశీల్దార్ మారూఫ్ హుస్సేన్, సదుం ఎస్ఐ షేక్‌షా వల్లి, ఎంపిడిఒ కార్యాలయ ఎఒ డివిఎస్ హరిబాబు బుధవారం కలకటవారిపల్లి దళితవాడకు వెళ్లి గ్రామస్తులతో విచారణ చేపట్టారు. గ్రామస్తులను పేరుపేరునా పిలిచి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. ఓ వర్గం వారు దళితవాడలోని శ్రీ కోదండరామస్వామి ఆలయం ముందు ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వేరే చోటికి తరలించాలని విన్నవించారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఎన్ఆర్ఎస్ఎ విశ్రాంతి ఉద్యోగి శిబ్బాల యర్రయ్య, పద్మవతమ్మ దంపతులు గ్రామానికి మంచి చేయాలనే అభిప్రాయంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అనవసరంగా కొంతమంది విగ్రహ ప్రారంభోత్సవానికి అడ్డు తగులుతున్నారని వాపోయారు. మూడు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, నిచ్చెనను ఏర్పాటు చేశామని కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. ఇదిలా ఉండగా గ్రామంలోని ఇంకో వర్గం విగ్రహం ఏర్పాటుపై గ్రామంలో అందరి అభిప్రాయాలను వారు తీసుకోలేదని, కోదండ రామస్వామి దేవాలయం ముందు ఏర్పాటు చేసిన విగ్రహం ప్రహరీ గోడకు అతి దగ్గరగా ఉందని, హిందూ మనోభావాలు దెబ్బతింటాయని, హిందువులకు అసౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఇరు వర్గాల అభిప్రాయాలను తీసుకున్న తహశీల్దార్ అభిప్రాయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు. విచారణ సందర్భంగా గ్రామస్తులు పెద్దఎత్తున గుమిగూడారు. తిరుపతి, మదనపల్లి, పీలేరు నుండి దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున కలకట వారి పల్లి దళిత వాడకు చేరుకోవడంతో ఒక దశలో ఇరువర్గాలు మధ్య గలాటాలు జరుగు తాయోమోనని గ్రామస్తుల్లో కొంత ఆందోళన ఏర్పడింది. సదుం ఎస్సై షేక్ షావలి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు తగు జాగ్రత్తలు తీసుకోవడంతో గ్రామ కమిటీ ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు యమలా సుదర్శనం, పరమశివం, పోతన్న, మాజీ డిఎస్పి రామచంద్రయ్య, విశ్రాంత లెక్చరర్ రామచంద్రయ్య, గుండా మనోహర్, యమల చంద్రయ్య, స్థానిక దళిత నాయకులు ఆర్ వి రమణ, మల్లేపల్లి శ్రీనివాసులు, రామచంద్రయ్య, శ్రీరాములు, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయిలో ఎస్వీయూకు అగ్రస్థానం

ప్రజాశక్తి - క్యాంపస్

ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ - 2025లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రపంచ గుర్తింపును సాధించిందని వర్సిటీ ఇంచార్జ్ విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రకటించిన వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్‌లో ఎస్వీయూ 1201-1500 పరిధిలో ర్యాంక్ నమోదు చేసుకుందని తెలిపారు. టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్- 2025 సూక్ష్మంగా రూపొందించబడిన 18 సూచికలను ఉపయోగించి ప్రపంచవ్యాప్తంగా విశ్వవిద్యాలయ పనితీరును సమగ్రంగా మూల్యాంకనం చేసింది. గత సంవత్సరంతో పోలిస్తే 185 కొత్త ఎంట్రీలు ఉన్నాయి. టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్ - 2025లో ఎస్వీయూ టీచింగ్‌లో 36.2, రీసెర్చ్ ఎన్విరాన్‌మెంట్‌లో 11.6, రీసెర్చ్ క్వాలిటీలో 26.3, ఇండస్ట్రీలో 25.6, ఇంటర్నేషనల్ ఔట్‌లుక్‌లో 29.2 సాధించిందని వెల్లడించారు. ఈ సందర్భంగా విసి ఆచార్య సిహెచ్.అప్పారావు మాట్లాడుతూ ఈ ర్యాంకింగ్‌లు మా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థుల సమిష్టి కషికి నిదర్శనం అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు మాట్లాడుతూ ఈ విజయం అకడమిక్ ,రీసెర్చ్ ఎక్సలెన్స్‌పై నిబద్ధతను ప్రదర్శిస్తుందని, భవిష్యత్తులో మరింత గొప్ప విజయాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు.

ఎస్ఇ శ్యాంసుందర్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ సూపరిండెంట్ ఇంజనీర్గా శ్యాంసుందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ ఎన్.మౌర్య ను నూతన సూపరింటెండెంట్ ఇంజినీర్ గా నియమితులైన శ్యాంసుందర్ బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఈగా పనిచేస్తున్న మోహన్ బదిలీపై నెల్లూరు పబ్లిక్ హెల్త్ ఎస్ఈగా వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఈ శ్యాంసుందర్, బదిలీపై వెళుతున్న ఎస్ఈ మోహన్ ను మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, డిఈ లు మహేష్, రాజు, లలిత, వెంకట ప్రసాద్, రమణ, మదుకుమార్ ఘనంగా సన్మానించారు.

కమిషనర్‌ను కలిసిన శ్యాంసుందర్

పిఎంస్వనిధి రుణాలు మంజూరు చేయండి : కమిషనర్

వీధి విక్రయదారులకు పీఎం స్వనిది పథకంలో అందించే రుణాలను అర్హులైన వారికి త్వరితగతిన అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ లెవల్ బ్యాంకర్లతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏ ఏ బ్యాంకుల నుండి ఎంత మందికి రుణాలు మంజూరు చేశారు. ఎందుకు ఆలస్యం అవుతున్నాయనే అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని బ్యాంకుల వారికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని అన్నారు. అర్హులైన వారిని అందరినీ గుర్తించాలని మెప్మా అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న డాక్యుమెంట్స్ అన్ని వారంలోపు పూర్తి చేసి బ్యాంకర్లకు అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాధమ్మ, ఎల్. డి.ఎం. విశ్వనాథ రెడ్డి, టి.ఈ లు కష్ణవేణి, ప్రమీల, సి.ఎం.ఎం. శ్రీరాములు ఉన్నారు.

మద్యం టెం'డర్'

దరఖాస్తు చేయకుండా సిండికేట్
నామినేటెడ్ పదవులకూ లింక్
ఆ కిక్కే వద్దన్న 'పెద్దాయన'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

వ్యాపారం ఏదైనా కొందరు కూటమి నేతలు 'రింగ్' అవుతున్నారు. నిన్నటిదాకా ఇసుక వ్యాపారాల్లో వాటాలు పంచుకున్న ఆ నేతలు నేడు మద్యం వ్యాపార వాటాలూ మావేనంటున్నారు. దీంతో శ్రీకాళహస్తి ఎక్సైజ్ శాఖ డివిజన్ పరిధిలో మద్యం దుకాణాలకు తమను కాదని ఇంకెవరూ దరఖాస్తు వేయనీకుండా బెదిరింపుల స్కెచ్ వేసినట్లు సమాచారం. ఫలితంగా శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో కేవలం 135 దరఖాస్తులే దాఖలు కావడం గమనార్హం. 30 మద్యం షాపుల నిర్వహణకు ప్రభుత్వం నుంచి అనుమతులు రాగా ఒక్కో మద్యం దుకాణానికి కనీసం ఐదుకు మించి దరఖాస్తులు పడకపోవడం కూటమి నేతల టెండ'రింగ్'కు అద్దం పడుతోంది.

వచ్చిన దరఖాస్తులివి!

శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో 12 షాప్ (టీపీటీ 55 నుంచి 66 వరకు)లకు గాను ఇప్పటి వరకు 33 దరఖాస్తులే వచ్చాయి. బుచ్చినాయుడుకండ్రిగ పరిధిలో 5 షాపు(టీపీటీ 67 నుంచి 71 వరకు)లకు 23 దరఖాస్తులు, కేవీబీపురం మండలం పరిధిలో 3 షాపులకు(టీపీటీ 72 నుంచి 74 వరకు) అత్యధికంగా 40 దరఖాస్తులు, తొట్టంబేడు మండల పరిధిలో 3 షాపులకు(టీపీటీ 75 నుంచి 77 వరకు)కేవలం

13 దరఖాస్తులు, ఏర్పేడు మండలంలో 7 షాపులకు (టీపీటీ 78 నుంచి 84 వరకు) 26 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. మొత్తంగా 9వ తేదీ నాటికి శ్రీకాళహస్తి పరిధిలో 135 దరఖాస్తులు రాగా, ఆ వివరాలన్నీ కీలక నేతకు చేరినట్లు సమాచారం. అయితే మద్యం దుకాణాల టెండర్లలో ఇతరుల నుంచి తమకు పోటీ లేకుండా రెండు నియోజకవర్గాల కూటమి నేతలు సిండికేట్ గా ఏర్పడి అతి తక్కువ స్థాయిలో దరఖాస్తులు వేయించినట్లుగా తెలుస్తోంది. ఇటీవల శ్రీకాళహస్తీశ్వరాలయ సెక్యూరిటీ టెండర్ అంశంలో కొందరు కూటమి నేతలు పాత టెండర్ దారుడు దరఖాస్తు చేయకుండా అడ్డుకున్న సంఘటన వెలుగు చూసిన సంగతి తెలిసిందే. బయట వ్యక్తులు టెండర్ వేయకుండా తొట్టంబేడు మండలంలోని ఓ కీలక కూటమినేత మద్యం టెండర్ల వ్యవహారాలన్నిటిని చూస్తున్నట్లు సమాచారం.

నామినేటెడ్ పదవులకూ లింక్?

మద్యం షాపులకు దరఖాస్తులు మాట అటు ఉంచితే.. టెండర్ ను నామినేటెడ్ పదవులతో లింకు పెట్టినట్లుగా చెప్పుకుంటున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో కూటమి గెలుపు కోసం కష్టపడిన వ్యక్తులు చాలామందే ఉన్నారు. వారంతా నామినేటెడ్ పదవులపై భారీగానే ఆశలు పెంచుకున్నారు. నామినేటెడ్ పదవులు పరిమితి గానే ఉండడం, పైగా టీడీపీతో బిజెపి, జనసేన లు జతకట్టడంతో పదవుల పందారం అధిష్టానానికి తలనొప్పి అని చెప్పాలి. ఈ క్రమంలో మద్యం దుకాణాల టెండర్ బాణాన్ని ఆశావహులకు సంధించినట్లు చెప్పుకుంటున్నారు. మద్యం దుకాణం కావాలంటే నామినేటెడ్ పదవుల్లో జోక్యం చేసుకోరాదని ఆ బాణం సారాంశం. ఈ నేపథ్యంలోనే శ్రీకాళహస్తి పెద్దాయనగా చెప్పుకునే ఓ కూటమి నేతకు మద్యం టెండర్లపై భారీ ఆఫర్ ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారు. కాకపోతే సున్నితంగా తిరస్కరించినట్లుగా తెలుస్తోంది. మరి మద్యం దుకాణాల టెండర్ ఆఫర్ ను నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న ఆశావహుల్లో ఎంతమంది స్వాగతిస్తారో? ఎంతమంది తిరస్కరిస్తారో వేచి చూడాల్సి ఉంది.

కోటలో అర్ధాంతరంగా ఆగిన...

స్టేడియంకు మహర్దశ

- రూ.1.30 లక్షలతో అభివృద్ధి పనులు
- మరో బైపాస్ నిర్మాణానికి ప్రతిపాదన

కోట పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - కోట

కోట పంచాయతీలో అభివృద్ధి పనులను రూ.కోటి 30 లక్షల వ్యయంతో శరవేగంగా చేపట్టినట్లు టిడిపి ముస్లీం మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్ చెప్పారు. రూ.2 కోట్లతో నిర్మించ తలపెట్టి అర్థాంతరంగా ఆగిన స్టేడియాన్ని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కోటి రూపాయలతో మరో బైపాస్ నిర్మాణానికి ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. టిడిపి కూటమి హయాంలో గూడూరు ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో కోట పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని 'ప్రజాశక్తి'కి తెలిపారు. కోట పంచాయతీలో కోటి రూపాయలతో మండల గ్రాంట్‌లో 40 లక్షలు, ఎన్ఆర్ఇజిఎస్ కింద 40 లక్షలు, ఇరిగేషన్ కింద 20 లక్షలతో పలుచోట్ల సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఎంఎల్ఎ సహకారంతో 250 మీటర్లు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మించామన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.30 లక్షలు మంజూరయ్యిందన్నారు. కోట క్రాస్‌రోడ్డు, అరుంధతివాడ ఎస్సీ, ఎస్టీ కాలనీ ప్రజల కోసం ఆర్‌డబ్ల్యుఎస్ నిధుల కింద పైప్‌లైన్ నిర్మాణానికి త్వరలో పనులు చేపడతామన్నారు. శ్యామసుందరపురంలో రూ.25 లక్షలతో డ్రైనేజి నిర్మాణం, కోట దళితవాడ, రవినగర్ ఎస్టీ కాలనీ, నార్త్ గిరిజన కాలనీలో డ్రైనేజి పనులు పూర్తి చేశామన్నారు. కోట మెయిన్ రోడ్డులో ఉన్న గోపాల్ రెడ్డి విగ్రహం నుండి కోటమ్మ గుడి కి వెళ్లే బైపాస్ రోడ్డు లాగే మరొక బైపాస్ రోడ్డు ను లాయర్ గోపాల్ రెడ్డి నివాసం వద్ద నుండి ఎస్సీ గురుకుల పాఠశాల మీదుగా ఒక మినీ కల్వర్టుతో శ్రీ కోటమ్మ దేవస్థానం వరకు మరొక బైపాస్ రోడ్డు పనులను కోటి రూపాయలతో నిర్మించడానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కోట దళితవాడలో ఎంపిటిసి దారా సురేష్ ఆధ్వర్యంలో ఐదు చోట్ల సిసి రోడ్లను నిర్మించామన్నారు. షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో రెండు చోట్ల సిసి రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో అల్లారెడ్డి వెంకటకష్ణారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను నైపుణ్యత కలిగిన క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే దక్పథంతో రెండు కోట్ల రూపాయలతో స్టేడియంను నిర్మించడం జరిగిందని, అయితే పలు కారణాలవల్ల అర్ధంతరంగా నిలిచిన ఆ స్టేడియం పనులను ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేయనున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో కోటలో ప్రతి వీధి సిమెంట్ రోడ్డు,డ్రైనేజి

రోడ్డును పరిశీలిస్తున్న జలీల్ అహ్మద్

సుప్రీం తీర్పు బాబుకు నచ్చలేదు : భూమన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

శ్రీవారి లడ్డు కల్తీపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చంద్రబాబుకు నచ్చ లేదని, ఢిల్లీ పర్యటన చేయడం విడ్డూరంగా ఉందని టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఢిల్లీ పర్యటనపై భూమన కరుణాకరరెడ్డి మండిపడ్డారు. కల్తీ లడ్డు కాదు అసలైన నెయ్యితో చేసిన ప్రసాదం అంటూ ప్రధాని మోడీ దగ్గర చంద్రబాబు చమత్కరించే వ్యాఖ్యలు చేయడం చూస్తే చంద్రబాబు దుర్బుద్ధి మరోసారి బయట పడిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత స్వతంత్ర దర్యాప్తు బందం ఏర్పాటు చేసిన తర్వాత కూడా సిఎం వైఖరిలో ఎలాంటి మార్పు లేదన్నారు. ప్రధాని మోదిని సి.బి.ఐని ప్రభావితం చేసేలా చంద్రబాబు వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష పాల్గొన్నారు.

పార్కు స్థలం ఆక్రమణ

- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరి పట్టణ పరిధిలోని ఎన్‌జిఒ కాలనీ పార్కుకు కేటాయించిన స్థలాన్ని కొంత మంది వ్యక్తులు ఆక్రమించారు. సర్వే నెంబరు150, 151లో దాదాపు 50 సెంట్లకు పైగా ఉన్న ఈ స్థలాన్ని ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పార్కుకు కేటాయించి నిధులు మంజూరు చేశారు. కాంట్రాక్టర్లు గత ప్రభుత్వం పనులు చేసేందుకు ముందుకు రాకపోవడంతో పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. కొంతమంది ఆ ప్రాంత వాసులు అధికార పార్టీ అండదండలతో స్థలాన్ని ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మించారని ఆప్రాంతాన్ని చెందిన మాజీ ఉప సర్పంచ్ నారి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తామే స్వయంగా ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చినా అధికారపార్టీ అండదండలు మెండుగా ఉండడంతో ఆక్రమణదారునిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండానే వెను తిరిగారన్నారు. ఇకనైనా మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణను తొలగించి పార్కు స్థలాన్ని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆక్రమణకు గురైన మున్సిపల్ పార్కు స్థలం

క్రైం న్యూస్

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషాచలం అటవీ పరిధి చిత్తూరు పట్టణ సమీపంలోని సంతపేట అటవీప్రాంతంలో 11 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ సహా నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. టాస్క్ ఫోర్సు ఉన్నత అధికారుల సూచనలతో ఆర్ఐ కె. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్‌ఎస్ఐలు కె సురేష్ బాబు, వై విశ్వనాథ్ బృందాలు చిత్తూరు పట్టణ సమీపంలో కూంబింగ్ చేపట్టారన్నారు. సంతపేట బీట్ పరిధిలోని కాజూరు వద్ద నలుగురు అనుమానస్పద వ్యక్తులను పట్టుకుని విచారించగా 11ఎర్రచందనం దుంగలను, మోటారు సైకిల్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన వ్యక్తులను చిత్తూరుకు చెందిన వారిగా గుర్తించామన్నారు. వీరిపై తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారన్నారు.

ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి- కోట: కోట మండలం, కోట గ్రామం మహాలక్ష్మమ్మ వీధికి చెందిన ప్రసాద్ (డ్రైవర్) ఏకైక కుమారుడు కార్తీక్ (19) బుధవారం ఉదయం విద్యానగర్ పెట్రోల్ బంక్ సమీపం వద్ద ద్విచక్ర వాహనం నడుపుతుండగా మరొక బైక్ అడ్డు వచ్చింది. దీంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ని ఢీ కొంది. ఎక్కువ గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. దీంతో కోట ప్రజలు కార్తీక్ కు కన్నీటి నివాళులు అర్పించారు. దీనిపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీడీవో రమేష్ బాబు బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీవో రమేష్‌బాబు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు ఎంపీడీవోగా రమేష్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో ఇందిరమ్మ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు రామచంద్రాపురం మండలానికి బదిలీ అయ్యారు. తిరుపతి రూరల్ మండలంలో పనిచేస్తున్న రమేష్ బాబు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పుత్తూరు మండలానికి బదిలీ అయి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఇందుకు అధికారులు, మండల ప్రజలు సహకరించాలని కోరారు.

బొత్స సత్యనారాయణను కలిసిన సాయి ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - కోట: వైసిపి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను కోట మండలం వైసీపీ సీనియర్ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, వాకాడు మండలం ఎర్రగాలి పల్లి పంచాయతీ సర్పంచ్ ముప్పాళ్ల విజయ్ కుమార్లు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మీలాంటి యువ నాయకులు వైసీపీ పార్టీలో వుంటూ వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారని చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి మళ్లీ వైయస్ జగన్‌మోహరెడ్డిని ముఖ్యమంత్రిని చేసే వరకు విశ్రమింపబోమని తెలిపారు. గూడూరు నియోజక వర్గంలో రాజకీయ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారని చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు.

మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను కలిసిన వైసీపీ సీనియర్ నాయకులు

ఎంపీడీవోకు సత్కారం

ఎంపీడీవోను సత్కరిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఇటీవల తిరుపతి రూరల్ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన రామచంద్రను మంగళం సప్తగిరి కాలనీ పంచాయతీ టీడీపీ అధ్యక్షులు జడారెడ్డి భాస్కర్ రెడ్డి, కార్యదర్శి అల్లా బాషా, బూత్ ఇన్చార్జిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా నియమితులైన జయశంకర్, మంగళం ఎలక్ట్రికల్ ఏఈ మోహన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు సుబ్బు యాదవ్, ఉపాధ్యక్షులు కేశవ, కార్యదర్శి గోపి, నాగభూషణం, మహిళా ఉపాధ్యక్షురాలు వెంకటసుబ్బమ్మ, బూత్ ఇన్‌ఛార్జి చాణిక్య పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక ఆధార్ క్యాంపు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : తపాలా వారోత్సవాల్లో భాగంగా ఈనెల 10 వ తేదీన గూడూరు పోస్టల్ కార్యాలయంలో ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ జాఫర్ సాదిక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆధార్ కార్డులో మార్పులు , ఫోన్ నంబర్ లింక్ , నూతన ఆధార్ కార్డ్ నమోదుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. గూడూరు డివిజన్‌లో నాలుగు కేంద్రాల్లో విందురు, చేజర్ల, పొదలకూరు, తడ పోస్టల్ కార్యాలయాల్లో ఈ సేవలు పొందవచ్చని తెలిపారు. వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెన్నలపాడు రీచ్ వద్ద ట్రెంచ్ ఏర్పాటు

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ఇసుక రీచ్ వద్ద ఏర్పాటు చేసిన ట్రెంచ్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం పెన్నలపాడు-విరూపాక్షపురం స్వర్ణముఖి నది ఇసుక రీచ్ వద్ద అక్రమ ఇసుక తవ్వకాలకు రెవెన్యూ అధికారులు అడ్డుకట్ట వేశారు. నదిలోకి జెసిబిలు, హిటాచీలు, ట్రాక్టర్లు, టిప్పర్లు వెళ్లకుడా బుధవారం రాత్రి ట్రెంచ్ ఏర్పాటు చేశారు. మూడు రోజుల క్రితం 'ప్రజాశక్తి'లో పెన్నలపాడు ఇసుక రీచ్ వద్ద అక్రమ తవ్వకాలపై కథనం వెలువడింది. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం తొట్టంబేడు మండల తహశీల్దారు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ట్రెంచ్‌ను, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు: జడ్జి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: 14 సంవత్సరాలు లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే బాల కార్మిక చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌సి రాఘవేంద్ర పేర్కొన్నారు. ఆపరేషన్ స్వేచ్ఛలో భాగంగా బాల కార్మికులను పనిలో పెట్టు కోకూడదని కోర్టు సిబ్బంది, పుత్తూరు కార్మిక శాఖ అధికారి హేమహరి కలిసి బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు హోటల్లో వెల్డింగ్ షాపుల్లో, ఇతర దుకాణాల్లో, వాణిజ్య సముదాయాల్లో 14 సంవత్సరాలు కంటే తక్కువగా వున్న చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దీన్ని విస్మరించి ఎవరైనా పనిలో పెట్టుకుంటే దుకాణ యజమానిపై చర్యలు చట్టపరమైన చర్యలు తీసుకొని జరిమానా, దుకాణ యజమాన్యానికి అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు కలిసి పట్టణంలో దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి యజమానులకు అవగాహన కల్పించారు. బడి ఈడు పిల్లలను బడికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై తిరుపతి మంగళంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

తిరుపతి(మంగళం): తిరుపతి నగరంలో షాపింగ్ మాల్స్, దుకాణాల్లో బాల కార్మికుల నిర్మూలనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఐడి, లేబర్ డిపార్టుమెంటు అధికారులు, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు షాపింగ్ మాల్స్, రెస్టారెంట్స్‌లో బాల కార్మికులు ఎవరైనా పని చేస్తున్నారా? అని తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇద్దరి బాలురను అధికారులు గుర్తించారు. ఎవరైనా బాల కార్మికులకు పనులు అప్పగిస్తే బాల కార్మిక వ్యతిరేక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ చిన్నలాలప్ప హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎల్‌ఓలు రంగనాథ్, శ్రీమన్నారాయణ, రాజయ్య, ప్రవీణ్ కుమార్, ప్రభాస్, ప్రగతి సంస్థ తిరుపతి ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజారెడ్డి, రేవతి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

ఎస్‌వియూలో ముగిసిన రెండవ విడత పిజి అడ్మిషన్లు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయం ఆధ్వర్యంలో అక్టోబర్ 4వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు రెండవ విడత పిజి అడ్మిషన్లు నిర్వహించారు. విశ్వవిద్యాలయంలో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ పిజి సెట్ -2024 లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మొదటి, రెండవ విడతల్లో ఎస్వీయూలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో సర్టిఫికెట్‌లు పరిశీలించారని వివరించారు. ఇందులో అన్ని సబ్జెక్టులకు కలిపి మొత్తం 2,080 సీట్లు క్యాంపస్ లో వుండగా 1,215 మంది విద్యార్థులు వివిధ విభాగాలలో చేరారని తెలిపారు. ఇందులో ఆర్ట్స్ విభాగాల్లో 267, సైన్స్ విభాగాల్లో 576, కామర్స్ విభాగంలో 108 మంది , ఎంబిఏ విభాగంలో 132 మంది, ఎంసిఏ విభాగంలో 132 మంది విద్యార్థులు అడ్మిషన్స్ పొందారని, దాదాపు 59 శాతం విద్యార్థులు విశ్వవిద్యాలయంలో చేరారని ఎస్వీయూ రిజిస్ట్రారు, డిఓఏ డైరెక్టర్ ఆచార్య రమేష్ బాబు తెలిపారు.

గ్రంథాలయంలో అన్ని పుస్తకాలూ చదవాలి: విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్‌వియూ ప్రధాన గ్రంథాలయంలో అన్ని పుస్తకాలూ చదవాలని ఎస్‌వియూ విసి ఆచార్య అప్పారావు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ప్రతి ఏటా నిర్వహించే సరస్వతీ పూజను బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఎస్‌వియు ప్రధాన గ్రంథాలయం అధికారి ఆచార్య కొంగర సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్‌వియూ ఇన్‌ఛార్జి విసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు చక్కగా విద్యా బుద్ధులు అలవడేలా మంచి సంస్కారవంతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎస్వీయూ విద్యార్థులు వర్సిటీలోని ప్రధాన గ్రంథాలయంలోని వివిధ రకాల అన్ని విభాగాల పుస్తకాలను, అన్ని భాగాలకు సంబంధించిన పుస్తకాలను లైబ్రరీ నుంచి తీసుకుని, ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. ఎస్వీయూ విద్యార్థులు క్రమశిక్షణగా పట్టుదలతో చదివి ఉన్నతరంగాలలో రాణించాలని కోరారు. గ్రంథాలయ అధికారి ఆచార్య సురేంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ప్రధాన గ్రంథాలయంలోని వివిధ రకాల పుస్తకాలను, పిరియాడికల్స్, జర్నల్స్ లను చూసేందుకు మంచి అవకాశం ఉందన్నారు. ఇలాంటి అవకాశాన్ని ఎస్వీయూలో చదివి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఉద్యోగులు, నాన్ టీచింగ్ అసోసియేషన్ నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రణాళికలతోనే గ్రామాల అభివృద్ధి: ఈవోపీఆర్‌డీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పక్కా ప్రణాళికల ద్వారానే గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవచ్చని గూడూరు ఈవోపీఆర్‌డీ మోహన్, డిఎల్పివో వెంకట రమణలు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉప సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు బుధవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీల నిర్వహణలో ఉప సర్పంచులు , వార్డు మెంబర్లు, కార్యదర్శులు పరస్పర అవగాహనతో పనిచేస్తూ గ్రామాభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీల ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు , అధికారులు పాల్గొన్నారు.

ఓజిలి : మండలంలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులకు, ఉప సర్పంచ్‌లకు పంచాయతీ పాలనపై ఎంపిడివో కార్యాలయంలో బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. చెత్త నుంచి సంపద తయారీపై ఇన్‌ఛార్జి ఎంపీడీవో చంద్రశేఖర్ , డిఎల్పిఓ రవీంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి రేణుక అవగాహన కల్పించారు. పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణపై క్షేత్ర స్థాయి పర్యటన, పారిశుధ్యం తదితర అంశాలపై శిక్షణలో వివరించారు. గ్రామాల్లో మంచి నీటి సౌకర్యం, వీధి విద్యుత్ దీపాలు , పారిశుధ్యంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: వ్యవసాయ యంత్ర పరికరాలు కోసం రైతులు వారి పేర్లను రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని బుచ్చినాయుడు కండ్రిగ వ్యవసాయశాఖ అధికారిణి భారతి పేర్కొన్నారు. బిఎన్ కండ్రిగ మండలంలోని కాంబాకంలో వ్యవసాయ శాఖ హార్టికల్చర్ అధికారిణి యామిని ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది'ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ పీఎం కిసాన్ సొమ్ము పెండింగ్‌లో వున్న రైతులు వ్యవసాయ శాఖను సంప్రదించాలన్నారు. తద్వారా రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ సొమ్ము జమ అయ్యేలా అధికారులు క్లియర్ చేస్తారన్నారు. మైక్రో ఇరిగేషన్ పరికరాలు స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలు కావలసిన రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తుందన్నారు. అవసరమైన రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం పంచాయతీలో పలువురు రైతులకు సంబంధించిన నారుమడులను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ అధికారులు పలువురు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : మండలంలోని స్థానిక వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం కైలాసపురం, నంది మంగళంలో 'పొలం పిలుస్తోంది'ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కోదండయ్య, ఉద్యానవన శాఖ అధికారి వెంకట సౌజన్యలు పంట పొలాల్లో రైతులకు అవగాహన కల్పించారు. రాయితీ పథకాలు వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ శాఖల పథకాలు రైతులకు వివరించారు. రాయితీలతో డ్రిప్ , స్ప్రింక్లర్లు సబ్సిడీపై లభిస్తాయని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూలసాగుకు సంబంధించి ఉద్యాన శాఖ ద్వారా సంపంగి, చామంతి బంతి, రోజా తోటలు వేసుకున్న రైతులకు ఎకరానికి రూ 6,400 రాయితీ ఇస్తారని తెలిపారు. నందిమంగళంలోని సంపంగి తోటను సందర్శించి మెలకువలు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్యవేడు: వ్యవసాయ యంత్ర పరికరాలు కోసం రైతులు వారి పేర్లను రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని సత్యవేడు వ్యవసాయశాఖ ఏడి సుబ్రహ్మణ్యం కోరారు. బుధవారం సత్యవేడు పట్టణంలోని దలవాయి అగ్రహారం, సత్యవేడులో వ్యవసాయ శాఖ ఏవో మురళి ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ పీఎం కిసాన్ సొమ్ము పెండింగ్‌లో ఉన్న రైతులు వ్యవసాయ శాఖను సంప్రదించాలన్నారు. తద్వారా రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ సొమ్ము జమ అయ్యేలా అధికారులు క్లియర్ చేస్తారన్నారు. మైక్రో ఇరిగేషన్ పరికరాలు, స్ప్రింక్లర్లు,డ్రిప్ పరికరాలు కావలసిన రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తుందన్నారు.

'కన్సల్టెన్సీ సేవలు' పై సమావేశం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో కన్సల్టెన్సీ సేవలు పై బుధవారం ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ కళాశాలల నుంచి 50 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు వి రవి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులతో నిర్మాణ రంగంలో యన్ఇసిజికి వున్న నమూనాలను పరీక్షించే సామర్థ్యం నమూనాలను పరీక్షించే పరికరాలు, సర్వేయింగ్ అంచనా, ధృవీకరణ జారీ గురించి వివరించారు. అనంతరం కొత్త సాంకేతికత గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ కంపెనీల ప్రతినిధులు పి దశరథరామ్, సూర్యప్రకాష్ రెడ్డి, ఎస్ కె నాగూర్ బాషా, పివి మనోజ్ కుమార్ , కళాశాల ఏవో కొండా రెడ్డి పాల్గొన్నారు.

'జెవివి సేవలు అభినందనీయం'

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిరుపేద గర్భిణులకు పౌష్టికాహారాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షరీనా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత పది సంవత్సరాల నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు భోజనాలు పంపిణీ చేయడం అభినందనీయం అని, రాష్ట్రంలోనే ఎక్కడా లేదని అది ఒక్క గూడూరు జెవివికే సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన గుర్రం విజయ బాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, ప్రభాకర్, రాధయ్య, జగదీష్, సుబ్బారావు, ఆనంద్, మధుసూదన్, సుబ్రహ్మణ్యం, సుమన్ రెడ్డి, ప్రసాద్, పాలేటి విజయ్, సాయి పాల్గొన్నారు.

హనుమంత, గజవాహనాలపై ఊరేగిన కళ్యాణ వెంకన్న

ప్రజాశక్తి- రామచంద్రాపురం (తిరుపతి రూరల్): తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజు ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజవాహనంపై శ్రీ మలయప్ప స్వామి విహరించారు. చంద్రగిరి మండలం తొండవాడ, శానంబట్ల, పిచ్చినాయుడు పల్లి, గంగుడుపల్లి, దోర్నకంబాల పంచాయతీల భక్తులు సారెను తీసుకువచ్చారు. వారికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సాదరంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయించారు. అల్పాహారం వడ్డించి ఆప్యాయంగా పలుకరించి తీర్థ ప్రసాదాలు అందించారు. హనుమంత వాహన సేవ ముగిసిన తరువాత కల్యాణ మండపంలో స్నపన తిరుమంజనం నిర్వహించారు. హనుమంత వాహనం, గజ వాహనాల సందర్భంగా ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు దేవతా మూర్తుల వేష ధారణలతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

గరుడ సేవలో పద్మావతి వేషధారణలో సర్పంచ్

గరుడ సేవలో పద్మావతి వేషధారణలో సర్పంచ్ కందాటి మోహనప్రక్రియ

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: టిటిడి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన గరుడ వాహన సేవలో ఏర్పేడు మండలం ఎండి పుత్తూరు గ్రామ సర్పంచ్ కందాటి మోహన ప్రియ పద్మావతి అమ్మవారి వేషధారణ లో పాల్గొని అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుమలలో తన ప్రతిభను ప్రదర్శించే అవకాశం లభించిందన్నారు.

క్యాన్సర్ పై ఉచిత అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్, టాటా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాలలోని అధ్యాపకులు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులకి క్యాన్సర్ పై ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీకార్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ మారిన జీవనశైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్ల వలన పురుషులు, మహిళ లు అనే లింగ వివక్ష లేకుండా చూసుకోవాలన్నారు. క్యాన్సర్ ఎవరికి ఎప్పుడు, ఎందుకు, ఎలా వస్తుందో చెప్పలేమని, క్యాన్సర్ శరీరంలోని ఏ భాగంలోనైనా రావొచ్చు. నోరు, ఛాతీ, ఊపిరితిత్తులు, గొంతు, స్వరపేటిక, రొమ్ము, శ్వాసకోశ, ప్రోస్టేట్, పేగు, జీర్ణశయ, కాలేయ క్యాన్సర్ ల వంటి దాదాపు 100కు పైగా క్యాన్సర్ రకాలు ఉన్నాయన్నారు. గడిచిన 30 సంవత్సరాల్లో ప్రపంచ వ్యాప్తంగా 50 ఏళ్ల లోపు వయస్సు గల వారిలో క్యాన్సర్ కేసులు ఏకంగా 79 శాతం పెరిగాయంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వుందో తెలుసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా సిబ్బందికి ఉచితంగా బిపి,షుగర్, స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంవి రమణ, డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్ రమేష్ బాబు, డిస్ట్రిక్ ప్రోగ్రాం మేనేజర్ హేమంత్, డా. వెంకయ్య బాబు, స్టాఫ్ నర్స్ మెహతాజ్, డీఈఓ మహేందర, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రెడ్డి కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలుకు కృషి చేయాలని కోరారు.

ప్రభుత్వ పథకాల అమలుకు కృషి

- పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రబాబు

బదిలీపై వచ్చిన అధికారులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : బదిలీపై వెళ్లిన కార్యాలయ సిబ్బందికి , నూతనంగా బదిలీపై వచ్చిన వివిధ హోదాల్లో వున్న 13 మందికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలుకు కృషి చేయాలని డివిజన్‌ను జిల్లాలో మొదటి స్థానానికి తీసుకురావాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయతీ రాజ్ డిప్లమో ఇంజనీర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ గూడూరు పంచాయతీరాజ్ డివిజన్ పరిధిలో ఉత్తమ ఇంజనీర్లుగా జిల్లా స్థాయిలో అవార్డులు పొందిన ఇంజనీర్లు ఎక్కువ మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో కృషి చేసి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ పథకాల అమలులో కృషి చేయాలని కార్యాలయ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రబాబు, గూడూరు సబ్ డివిజన్ లో నూతనంగా చేరిన డిఈఈ శ్రీనివాసరావు, నాయుడుపేట డిఈ ఈ రమణయ్య, డిఈలు కృష్ణబాబు, రామచంద్రయ్య, లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్లు వెంకటేశ్వర్లు, ఇలియాస్ అహ్మద్, కిరణ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం, పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి తుమ్మలగుంట శ్రీ మూలస్థానం ఎల్లమ్మ దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అన్నదానం, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశామని నిర్వాహకులు తెలిపారు. అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి, డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు విచ్చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయంలో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు.

రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారు..

- టిపిసిసీ అధ్యక్షులు బొమ్మన మహేష్ కుమార్ గౌడ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): భవిష్యత్తులో రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మన మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తిరుపతి పర్యటనలో భాగంగా మహేష్ కుమార్ గౌడ్‌కు తిరుపతి, చిత్తూరు జిల్లాల కాంగ్రెస్ శ్రేణులు, బీసీ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో అభినందనను ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ ప్రభంజనం మరింత పుంజుకుందని , రాహుల్ గాంధీని ప్రధానమంత్రి కాకుండా అడ్డుకోవడానికి విఫల యత్నాలు చేస్తున్నారని, ఏపీసీసీ బలోపేతానికి ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోరితే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కలతో కలిసి ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు, తిరుపతి పట్టణ అధ్యక్షులు చిట్టిబాబు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు భాస్కర్, జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు నాగరాజుగౌడ్, వాసు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసేది కాంగ్రెస్ టిఅన్నారు. ఈ కార్యక్ర మం లో కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బుల్లెట్ రవి, శివశంకర్, దామోదర్ రెడ్డి, నాని, వేల్ రెడ్డి, లోకేష్ రెడ్డి, ఉమేష్, చిరంజీవి పాల్గొన్నారు.



టిపిసిసి అధ్యక్షుడిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: TIRUPATI

I.A.No.259 OF 2023

O.S. No. 202 OF 2015

Union Bank of India, (Erstwhile Corporation Bank)
Rep by its Senior Manager, Beri Street Branch, Tirupati ...Petitioner/ Plaintiff

Vs

P.Siva Kumar and others ...Respondents/Defendants

NOTICE SUMMONS TO THE RESPONDENTS/DEFENDANT No.4 to 7

1) P.Kondamma W/o Late P.Siva Kumar
2) P.Nagaraja S/o Late P. Siva Kumar
3) P.Suresh S/o Late P. Siva Kumar
4) P.Indraja D/o Late P. Siva Kumar

No.1 to 4 are residing at D.No.18-8-67, 1st Floor, Madhura Nagar, Tirupati. Please take notice that the above I.A.No.259 OF 2023 in the suit filed by the plaintiff for Recovery of the Suit amount of Rs.6,34,736/- due by one P.Siva Kumar, husband of No.1 and father of 3 to 4 under Loan A/c No.CMORT/050042 dt.20-12-2005 and the matter is posted for your appearance on 11-11-2024 before the above Hon'ble Court please attend either in presence or through your counsel at about 10.30 a.m., failing which the matter will be decided ex-parte.

Date of Hearing: 11-11-2024

Advocate, S.M.Jhan, B.A., LLB.,

పుత్తూరు పురపాలక సంఘ కార్యాలయము, పుత్తూరు

ఆర్.ఓ.సి.నెం. 90/2019/ఎ1 తేది:07-10-2024

బహిరంగ వేలము ప్రకటన

పుత్తూరు పురపాలక సంఘ ఆదాయ వనరులైన షాపింగ్ కాంప్లెక్స్, దినసరి కూరగాయల మార్కెట్ నందలి అంగడి గదులు, ఓపెన్ స్పేసెస్ మరియు మటన్ స్టాల్స్/షాపులు అద్దె ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ పురపాలకచట్టము సెక్షన్ 277 ననుసరించి '3' సంవత్సరముల కాలపరిమితి అద్దెకు/లీజుకు ఇచ్చుటకుగాను పురపాలక సంఘ కార్యాలయము నందు తేది: 17.10.2024న ఉదయం 11:00 గంటలకు కమీషనరుగారిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ బహిరంగవేలం నిర్వహించబడును. వేలము నందు పాల్గొనువారు పుత్తూరు పురపాలక సంఘం అసాధారణ రాజపత్రం నెం.90/2024 తేది: 07.02.2024 నందలి షరతులను పాటించవలెను.

వరుస సంఖ్య	వివరములు	షాపు రూము సంఖ్య	షాల్వేన్సీ మొత్తం రూ॥ షాల్వేన్సీసమర్పించలేని వారు డిపాజిట్ చేయవలసిన మొత్తం రూ॥	బహిరంగ వేలం నందు పాట ఖరారైన హెచ్చు పాటదారుడు మూడు మాసముల అద్దె (జి.యస్.టి.) తో కలిపి ముందస్తుగా చెల్లించవలెను
1.	షాపింగ్ కాంప్లెక్స్	3,5 (రిజర్వు యస్.సి. కమ్యూనిటి కొరకు) 12,14 & 16	1,00,000/-	
2.	మటన్ షాపులు/స్టాల్స్	2 & 6	50,000/-	
3.	డి.వి.యం. (దినసరి కూరగాయల మార్కెట్)	4, 7, 8, 9, 10, 11, 12, 20, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 33, 34 & 35	30,000/-	
4.	ఓపెన్ స్పేసెస్	1,2,4 & 15	50,000/-	

1. వేలం పాటలో పాల్గొనే గుత్తదారుడు ధరావత్తును లేదా సాల్వేన్సిని సమర్పించవలెను, అట్లు మసర్పించని యెడల పాటలో పాల్గొనటకు అనర్హులు. 2. బహిరంగ వేలములో హెచ్చు పాట ఖాయపరచబడును. లీజు అగ్రిమెంటు హెచ్చు పాటదారుల స్వంత ఖర్చులతో సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు రిజిస్టరు చేయించుకొని కాపీ మునిసిపల్ ఆఫీసుకు అందజేయవలెను. 3. బహిరంగ వేలము పాట వాయిదా వేయుటకు, నిరాకరించుటకు కమిషనరు గారికి పూర్తి అధికారము కలదు. 4. ఒకరి తరపున మరొకరు వేలము పాటలో పాల్గొనకూడదు. 5. హెచ్చు పాటదారులు ఏ నెల బాడుగ అదే నెల 5వ తేది లోగా చెల్లించవలెను.

గమనిక: ఇతర వివరములకు/షరతులకు రెవెన్యూ ఆఫీసర్, ఫోన్ నెం. 8374488926, రెవెన్యూ ఇన్స్పెక్టర్,ఫోన్ నెం. 9849959456/9949081843 సంప్రదించవలెను.

సం/- ఎం. మంజునాథ్ గౌడ్, కమిషనర్,
పుత్తూరు పురపాలక సంఘం

CHANGE OF NAME

I, Habeeb Fathima (Old Name) W/o S.Khadar Habeeb have changed my Name as Fathima Habeeb (New Name) W/o S.Khadar Habeeb, Address D.No.1-79, South Post-Office Street, Renigunta Mandal, Tirupati District, A.P do herby solemnly affirms and state as follows.

మహారాజశ్రీ తిరుపతి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టులో

ఎస్.ఓ.పి.నెం. 6/2024

1) ఎ.మహేశ్వరి 2) ఎ.మౌనిక, 3) ఎ.పూజిత 4) ఎ.దేశమ్మ ...పిటీషనర్లు

V/s

The Senior Divisional Personnel Officer SC Rrailways, Guntakal, AP ...రెస్పాండెంట్

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి నా క్లయింట్స్ ఎ.మహేశ్వరి, ఎ.మౌనిక, ఎ.పూజిత గార్ల తండ్రి మరియు ఎ.దేశమ్మ గారి భర్త అయిన ఎ.సుబ్రమణ్యం సౌత్ సెంట్రల్ రైల్వేస్ SSE/C & W/TPTY డిపార్ట్‌మెంట్ రేణిగుంట టెక్నీషియన్-III, ఉద్యోగము చేస్తూ తేది. 31.10.2018న మరణించినారు. కావున సదరు సుబ్రమణ్యం మొదటి భార్య ఎ.దేశమ్మ (4వ పిటీషనర్) మరియు 2వ భార్య అయిన ఎ.వసంత గార్లు కారుణ్య ఉద్యోగము కోసము, డెత్ బెనిఫిట్స్ కోసము తిరుపతి 1వ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా వేసి సదరు దావా పెండింగ్‌లో ఉండగా 2వ భార్య అయిన ఎ.వసంత గారు తేది. 09.05.2021న చనిపోయినారు. సదరు ఎ.వసంత గారి వారసులైన పిటీషనర్స్ 1 to 3 సదరు దావాలో వారసులుగా చేరి సదరు దావాను లోక్ అదాలత్‌లో 2వ పిటీషనర్ ఎ.మౌనికకు ఉద్యోగం చెందులాగా మరియు డెత్ బెనిఫిట్స్‌లో 1, 2, 3 పిటీషనర్స్‌కు సగ భాగము మొదటి భార్య ఎ.దేశమ్మకు సగభాగము మరియు ప్రతినెల పెన్షన్ ఎ.దేశమ్మకు చెందులాగా రాజీ చేసుకొని తేది. 26.06.2022న అవార్డు నెం.453/2022 పొందియున్నారు. సదరు అవార్డు కాపికి సదరు రెస్పాండెంట్ అయిన సదరు SC రైల్వే వారు సక్ససన్ సర్టిఫికేట్ కోర్టు ద్వారా పొంది ఇవ్వవలసినదని నోటీసు ఇచ్చియున్నారు. సదరు నోటీసు అనుగుణంగా పై తెల్పిన పిటీషనర్స్ పై కోర్టు నందు సక్ససన్ సర్టిఫికేట్ కొరకు పై దావాను దాఖలు పరచియున్నారు. సదరు దావాలో ఎవ్వరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల తేది. 14.10.2024న ఉదయం 10.30 గం॥లకు పై తెల్పిన కోర్టు నందు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది.

వాయిదా తేది. 14.10.2024
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

తెల్లజాల వేణుగోపాల్
అడ్వకేట్, తిరుపతి. సెల్: 9849394446